




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

శుక్రవారం | 27 | మార్చి | 2026 పేజీలు : 8


# శ్రీ సీతారాముల కళ్యాణానికి సర్వం సిద్ధం

- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ. 351 కోట్ల తొలివిడత ఆలయాభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రేపు పట్టాభిషేకం





**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నేడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఇందుకు సంబందించి సర్వం సిద్ధమైంది. దక్షిణ అయోధ్య భద్రాద్రి విద్యుత్ దీప కాంతులతో వెలుగొందుతోంది. దీప కాంతుల వెలుగులతో పట్టణం పండుగ శోభను సంతరించుకుంది. ఆనవాయితీ ప్రకారం రాముదాసు కాలం నుండి ఆరుబయటే రాముల వారి పెళ్లి తంతు నిర్వహిస్తుంటారు. మిథిలా స్టేడియంలోని శిల్ప కళాశోభితమైన కళ్యాణ మండపాన్ని సర్వంగా సుంధరంగా తీర్చిదిద్దారు. దేశ నలు మూలల నుండి లక్షలాది మంది భక్తులు రాముల వారి కళ్యాణానికి తరలి రానుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు. ఎటు చూసినా దారులన్నీ భద్రాద్రి వైపే అన్నట్లు భక్తులు ఇప్పటికే మిగతా 2లో..

## భద్రాద్రిలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

-రూ.351 కోట్ల అభివృద్ధి పనులకు సిఎం భూమిపూజ

-మంత్రి తుమ్మల వెల్లడి



**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ అయోధ్య భద్రాద్రిలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేశ విదేశాల నుండి భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీర్చిదిద్దుతామని వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు వస్తున్నారని, అధికారులు సమర్ధవంతంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. శుక్రవారం ఉ.10.30 గం. నుండి మధ్యాహ్నం 12.30 గం. వరకు స్వామివారి కళ్యాణం, 28వ తేది పట్టాభిషేకం నిర్వహిస్తారని చెప్పారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. దేవస్థానం అభివృద్ధి కోసం రూ.351 కోట్లు మిగతా 2లో..

## పుకార్లు.. షికార్లు..!



-ఆందోళనలో వినియోగదారులు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రకరకాల పుకార్ల నడుమ వినియోగదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఒక పక్క పెట్రోల్, గ్యాస్ కొరత మరో పక్క లాక్‌డౌన్ ప్రచారాలు సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా జరుగుతున్నాయి. గతంలో ఆయిల్ పంపిణీ సంస్థలకు డీలర్లు పెద్ద మొత్తంలో బకాయిలు ఉండడంతో డీలర్లకు డీజిల్, పెట్రోల్ సరఫరాను నిలిపివేయడంతో డీజిల్, పెట్రోల్ కొరత ఏర్పడినట్లుగా విస్తృత ప్రచారం జరిగింది. దీనితో పెద్ద సంఖ్యలో వాహనాలు పెట్రోల్ బంక్‌ల ముందు హైదరాబాద్‌లో బారులు తీరాయి. ఆ సమాచారాన్ని, చిత్రాలను సోషల్ మీడియాలో చూసిన అనేక మంది వినియోగదారులు ఖమ్మం నగరంలోనూ బంకుల వద్దకు చేరుకుని మిగతా 2లో..

# శ్రీ సీతారాముల కళ్యాణానికి సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలి వస్తున్నారు.

**రానున్న ముఖ్యమంత్రి...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపు ఆనవాయితీ ప్రకారం భద్రాచలం చేరుకుని సీతారాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సతీ సమేతంగా సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని హెలీప్యాడ్ సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు స్వామివారి వేడుకను కనులారా వీక్షించేందుకు ప్రత్యేక సెక్టార్‌ను కళ్యాణ మండపానికి ఎదురుగా సిద్ధం చేశారు.

**రూ. 351 కోట్ల అభివృద్ధి పనులు శంకుస్థాపన...**

భద్రాచలం రామాలయాన్ని సర్వంగా సుందరంగా నూతన హంగులతో తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీరామనవమిను పురస్కరించుకుని శుక్రవారం రూ.351 కోట్లతో మొదటి దశ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయనున్నారు. ఇందుకోసం ఇంజనీరింగ్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం రూ.586 కోట్లను ఆలయాభివృద్ధి, విస్తరణ పనుల కోసం ప్రభుత్వం కేటాయించింది. ఈ పనులు మూడు దశల్లో పూర్తి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. తొలి దఫా రూ.75 కోట్లతో గోదావరిఘాట్ విస్తరణ పనులు, మౌళిక సదుపాయాల ఏర్పాటుకు, రూ.180 కోట్లతో అలయ చుట్టు ప్రకారాలు, కాంప్లెక్స్ పనులు, ఇతర అభివృద్ధి పనులు చేయనున్నారు. అదే విధంగా రూ.96 కోట్లతో రామాలయ పరిసరాలను అభివృద్ధి పనులు చేపడతారు. ఈ పనులు వచ్చే ఏడాది శ్రీరామ నవమి నాటికి పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు. ఇదిలా ఉండగా మిగతా రూ. 586 కోట్లలో రూ. 351 కోట్లు పనులు పోగా మిగతా రూ.235 కోట్ల నిధులను రెండు విడతల్లో ఆలయాభివృద్ధికి వినియోగించనున్నారు. ఈ పనులు 2029 నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. యాదాద్రికి మించి భద్రాద్రిని అభివృద్ధి చేసి తీరుతామని ముఖ్యమంత్రి చేసిన వాగ్దానంలో భాగంగా ప్రభుత్వం భద్రాద్రి దివ్యక్షేత్రం అభివృద్ధికి నిధులు కేటాయించడంతో రామభక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందిలా ఉండగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భద్రాచలం చేరుకుని రామాలయ పరిస ప్రాంతాల్లో కలియతిరిగి రాముల వారి కళ్యాణ వేడుక పనులను స్వయంగా పరిశీలించి



పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వస్తున్నందున గట్టిబందో బస్తు చర్యలతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తుమ్మల ఆదేశించారు.

**2 వేల మందితో బందోబస్తు ...**

శ్రీరామ నవమి సందర్భంగా సుమారు 2వేల మందితో గట్టిపోలీస్ బందోబస్తు నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి డిజిపి శశిధర్ రెడ్డి భద్రాచలం చేరుకుని బందోబస్తు చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. సిసి కెమెరాలు, డ్రోన్ల పర్యవేక్షణలో పట్టణం పోలీసుల ఆదీనంలో ఉండనుంది. ఇప్పటికే పోలీస్ శాఖ రూట్ మ్యాప్ కోసం భక్తుల సౌకర్యార్థం క్యూ ఆర్ కోడ్‌ను విడుదల చేసింది. నేటి శ్రీరామ నవమితో పాటు మరుసటి రోజు పట్టాభిషేకం ముగిసేంత వరకు రెండు రోజుల పాటు పోలీసు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి.

**భక్తుల కోసం...**

రాముల వారి పెళ్లి వేడుకకు విచ్చేసే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఛాందినీ వస్త్రాలతో పందిళ్లు ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం సదుపాయాలు కల్పించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదానికి గానూ 3 లక్షల లడ్డూలు సిద్ధం చేశారు. లడ్డూ ప్రసాదాల కోసం 19 కౌంటరు, కళ్యాణ తలంబ్రాల పంపిణీకి 80 ప్రత్యే కౌంటర్లు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించారు. సుమారు 32 వేల



మంది భక్తులు నేరుగా స్వామి వారి కళ్యాణాన్ని మిథిలా స్టేడియంలో ప్రత్యక్షంగా తిలకించనున్నారు. వేసవి తాపాన్ని తట్టుకునే విధంగా ఏసిలు, కూలర్లు, ఫ్యాన్లు అమరుస్తున్నారు. టిజి ఆర్‌టిసి, ఏపిఎస్ ఆర్టిసి వారు భక్తుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నారు. గోదావరి తీరంలో భక్తులు సేద తీరేందుకు చర్యలుచేపట్టారు. మహిళా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించారు. గోదావరిలో భక్తులు లోతుకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు నాటు పడవలు, గజీతగాళ్లను సిద్ధంగా ఉంచారు. గ్రామ ప చాయితీ ఆధ్వర్యంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో భక్తులకు మంచినీరు, మజ్జిక సదుపాయాన్ని కల్పిస్తున్నారు. అదే విధంగా పలు సంస్థలు భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

**రేపు పట్టాభిషేకం...**

శ్రీరామ నవమి ముగిన మరుసటి రోజు రామయ్యకు పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాహాజరుకానున్నారు. రాజాధిరాజుగా రామచంద్రమూర్తుల వారు భక్తులకు కనువిందు చేయనున్నారు.

# పుకార్లు.. షికార్లు..!

(మొదటిపేజీ తరువాయి)

అవసరం ఉన్నా లేకపోయినా తమ వాహనంలో పెద్ద మొత్తంలో పెట్రోల్, డీజిల్‌ను పోయించుకుంటున్నారు. గ్యాస్ సిలెండర్లకు సంబంధించి కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. భవిష్యత్తులో గ్యాస్ దొరకదని గ్యాస్ బుకింగ్ చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో గ్యాస్ బుక్ చేయడంతో ఆన్‌లైన్‌లో గ్యాస్ కూడా బుక్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. రోజుల తరబడి ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసిన కావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌పిజి సిలెండర్ల విక్రయాలను విస్తృత పర్చడంతో ప్రైవేటు డీలర్లు యథేచ్ఛగా విక్రయాలను సాగించారు. మైకుల ద్వారా పబ్లిసిటీ చేస్తూ ఇంటింటికి తిరిగి గ్యాస్ అందించారు. చాలా మందికి గ్యాస్ పంపిణీకి సంబంధించి పాసుపుస్తకాలు లేకపోయినా నేరుగా ఇండ్ల వద్దకు సరఫరా చేశారు. గ్యాస్ పాసుపుస్తకాలు తీసుకోవాలన్న ఆలోచన చాలా మందికి రాలేదు. కానీ ఇప్పుడు గ్యాస్ సిలెండర్ల కోసం ఒక పక్క బుకింగ్ కాక మరో పక్క పాసుపుస్తకాలు లేని వారు ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ పరిస్థితి ఈవిధంగా ఉంటే బుధవారం నుంచి దేశంలో లాక్‌డౌన్ విధించే పరిస్థితి ఏర్పడింది అని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండడంతో కొందరు నిత్యావసర వస్తువులను కూడా కొనుగోలు చేసి నిల్వ చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రులతో నరేంద్ర మోడీ సమావేశం చట్ట సభలలో మహిళా రిజర్వేషన్లపై జరుగుతుందని వార్తలు వస్తుం



డగా మరో పక్క లాక్‌డౌన్ విధించేందుకే ఈ సమావేశమని ప్రచారం జరుగుతుండటం ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. మొత్తంగా పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం మాత్రం సామాన్య ప్రజలపై ఒక్కింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వాస్తవ అవాస్తవాలను పక్కనపెడితే నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం క్రమేపి పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని జోరుగా ప్రచారం సాగుతుంది.

## భద్రాద్రిలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, స్వామివారి కళ్యాణ అనంతరం సిఎం అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారన్నారు. దేవాలయాభివృద్ధితో పాటు భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు రహదారులు, రైల్వే, నదీ మార్గాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అమరావతి జగ్దల్పూర్ మధ్య రవాణా సౌకర్యం విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. భద్రాచలాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకుని కరకట్ట ఎత్తు పెంపు, ఘాట్‌ల నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. అనంతరం భద్రాచలం అభివృద్ధి ప్రణాళిక ఫొటోలను మంత్రి పరిశీలించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శ్రీరామ నవమి, పట్టాభిషేక మహోత్సవాలు విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట దేవాదాయ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పిఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, భద్రాచలం ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు, దేవస్థానం ఇఓ దామోదర్ రావు, ఎస్‌పి రోహిత్ రాజ్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పుష్పయాగం పూజలు

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం దివ్య క్షేత్రం నందు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి, అమ్మవార్లకు శ్రీ పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన స్వామి వారి దివ్య కళ్యాణమహోత్సవం అనంతరం రాత్రి జరిగిన శ్రీవారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగేందుకు సహకరించిన దాతలు ఖమ్మం కెఎస్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామసర్పంచ్ తుళ్లూరు నిర్మలకుమారి దంపతులకు సేవాస మితి, పోలీస్‌శాఖ, స్వచ్ఛంద సంస్థల వారికే దేవాలయ కార్యనిర్వహణాధికారి కె.జగన్మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పుష్పయాగంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయదేవశర్మ, ఆలయ ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

ప్రజాపక్షం/పాల్వంచ : అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్ దేశంపై చేస్తున్న యుద్ధం కారణంతో పెరిగినముడి చమురు, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించి సామాన్యులకు అందుబాటులోకి తీసుకొని రావాలని పాలక ప్రభుత్వాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యుద్ధం కారణంతో గ్యాసు కొరత లేదంటూ, దేశ ప్రజల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని చెపుతూనే గ్యాసు ధరలను పెంచటం దారుణమన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని దీనితో పేదలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది దళారులు గ్యాసు కృత్రిమ కొరతను సృష్టిస్తూ రూ. 2000/ల నుండి 3000/లు బ్లాక్‌లో విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. అధిక ధరలకు కొనుగోలు చేయలేక పోతున్న చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను కొనసాగించలేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గ్యాసు అందుబాటులో లేదని, అటు కట్టెలు కూడా లేకపోవటంతో కొన్ని కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు గ్యాసు కొరతను నివారించి సక్రమంగా పంపిణీ చేసేందుకు తగు చర్యలు తీసుకొని సామాన్యులను ఆదుకోవాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి




### -ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో విశ్వ విద్యాలయ ఏర్పాటు హామీని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్తి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎదుట ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో యూనివర్సిటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లాలో మాత్రమే ఏర్పాటు చేయలేదన్నారు. 2008లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఖమ్మంలో ప్రకటించి విస్మరించారన్నారు. యూనివర్సిటీ సాధన కోసం దశాబ్దాల కాలంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న విశ్వ విద్యాలయాల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉమ్మడిజిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు కావాల్సిన వసతులు ఉన్నాయని 200లోపు కళాశాలలు ఉన్నాయన్నారు. 90వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఖమ్మం కేంద్రంగా ప్రభుత్వ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా మంత్రులు దృష్టిసారించి వెంటనే ప్రభుత్వ విశ్వ విద్యాలయ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు షేక్ నాగుల మీరా, జిల్లా నాయకులు గోపి, సుభాని, పవన్, నవీన్, సౌమ్య, ప్రవళిక, మేఘన, సమత, మమత, సానియా, సాయి నిఖిత, కళ్యాణి, కావేరి తదితరులు పాల్గొన్నారు.

## కంఠమేశ్వర ఆలయానికి రూ. 25వేలు విరాళం



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో నిర్మిస్తున్న కంఠమేశ్వర సూరమాంబ దేవాలయానికి మాజీ సర్పంచ్ రావెళ్ల మాధవి రూ. 25వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం ఆలయ కమిటీ సభ్యులకు రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ రావెళ్ల మాధవి వారి కుమారుడు రావెళ్ల వాసు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ మాధవికి రావెళ్ల వాసుకు గౌడ సంఘం, కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని పాపటపల్లి, విఆర్ బంజర గ్రామాల్లో లబ్ధిదారులు చిలుముల రూతమ్మ, మాచర్ల స్వరూప రాణి, బొడ్డు రమాదేవిలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాంకుడోత్ దీప్లా నాయక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో లబ్ది చేకూరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోటేరు చిన్ననర్సిరెడ్డి, విఆర్ బంజర సర్పంచ్ భూక్యా రమణ, ఊయ్యూరు ద్రాక్షవతి వెంకట నారాయణ, నాయకులు రాము నాయక్, బోయనపల్లి లక్ష్మణ్ గౌడ్, ఉప సర్పంచ్ అక్కినపల్లి ఉపేందర్, లక్కకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పిఎం స్వనిధి లబ్ధిదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఆర్‌బిఐ ఆదేశాల మేరకు ఖమ్మం మెప్మా సమన్వయంతో గురువారం పిఎం స్వనిధి లబ్ధిదారులైన వీధి వ్యాపారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బిఐ ఏజీఎం యశ్వంత్ సాయి, ఎల్‌డిఎం ఎ. రవిప్రసాద్ లు మాట్లాడుతూ వ్యాపార లాభాల్లో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేసుకోవాలని సూచించారు. నగదు రహిత చెల్లింపుల ద్వారా లభించే క్యాష్‌బ్యాక్, ఇతర ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఓటిపిలు ఎవరికి చెప్పవద్దని సూచించారు. పిఎం జీవన జ్యోతి బీమా యోజన, పిఎం సురక్ష బీమా యోజన వలన కలిగే లాభాల గురించి వివరించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉంటుందని లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఎంసి సుజాత, టిజిబి రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎం హరినాథ్, ఎస్‌బిఐ మేనేజర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిఎఫ్ఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీలోని 28వ వార్డుకు చెందిన సిపిఐ నాయకుడు చింతల నాగేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నివాళులర్పించారు. గురువారం వరంగల్‌క్రాస్‌రోడ్డులోని నివాసంలో ఆయన మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... పార్టీకి కమిట్‌మెంట్ కలిగిన నాగేశ్వరరావు లాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అలాగే ఆయన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, 29,28 వార్డుల సిపిఐ సెక్రటరీలు వెంపటి రాము, లగిశెట్టి రమేష్, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్‌తేజ్, అక్కినపల్లి చిన్న దేవయ్య, రెబ్బగొండ్ల గోపి, సన్నీ, కుమారులు చింతల ఉదయ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల ధర్నా

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** తెలంగాణ విద్యుత్ రంగానికి చెందిన ఆర్టిసన్ ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమయ్యారు. గురువారం సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు పట్టణంలోని డిఈ కార్యాలయం ముందు టివిఏఈ జేఏసి చైర్మన్ రాందాస్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్, ఆర్టిసన్లకు ప్రస్తుత ఓ అండ్ ఎం సర్వీస్ రూల్స్ అమలు, అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయడం వంటి కీలక అంశాలను వారు ముందుకు తెచ్చారు. అదే విధంగా 04122016కు ముందు అర్హతలు సాధించి ఇప్పటికీ ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిసన్‌గా గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జిఓ నం.11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. 2026 పీఆర్సీ (వేతన సవరణ) అమలు చేయాలని కూడా వారు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ ఆర్థిసన్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మార్చి 26, 30న ఉదయం 10:30 గంటలకు అన్ని ఆపరేషనల్ డివిజన్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 2న ఉదయం 10:30 గంటలకు ఆపరేషనల్ సర్కిల్ కార్యాలయాల వద్ద వంటా వార్పు కార్యక్రమంతో నిరసనలు చేపట్టనున్నారు. అదే రోజు



విద్యుత్ సౌధ, మింట్ కాంపౌండ్‌లోని కార్పొరేట్ కార్యాలయాలు, వరంగల్ విద్యుత్ భవన్ ఎదుట భోజన విరామ సమయంలో ధర్నాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 4న పాల్వంచలోని కేటిపిఎస్ గేట్ వద్ద, ఏప్రిల్ 7న వరంగల్‌లోని విద్యుత్ భవన్ ఎదుట మహా ధర్నాకు పిలుపునిచ్చారు. తమ డిమాండ్ లను నెరవేర్చకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ చైర్మన్ గుగులోతు రాందాస్ నాయక్, శ్రీనివాస్, వంశీ , చంద్రకళ, ఈశ్వరి, నాగేశ్వరరావు, సాంబ, సంపత్, కృష్ణ, మధు,ఆర్టిసన్, అన్ మ్యాన్డ్, పీస్ రేట్ కార్మికులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా ఆర్‌టిఏ తనిఖీలు

### - తీవ్రచర్చనీయాంశంగా ప్రజాపక్షం కథనం


రహదారులపై ఆర్‌టిఏ వసూళ్లు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని ప్రధాన రహదారులలో ఆర్‌టిఏ తనిఖీల పేరటి జరుగుతున్న దందాపై ప్రజాపక్షం పతాకస్థాయిలో రహదారులపై ఆర్‌టిఏ వసూళ్లు కథనం ప్రచురించిన విషయం విధితమే. ఈ కథనం గ్రామాలలోని వాట్సప్ గ్రూపులతో పాటు సామాజిక మధ్యమాలలో వైరల్ కావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పలువురు డ్రైవర్లు, యజమానులు వసూళ్ల పర్వం వాస్తవమేనంటూ ప్రజాపక్షం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కథనంనేపథ్యంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఎంతో అప్రమత్తతను చాటుకుని కట్టుదిట్టంగా పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి, ఫైన్లు విధించినట్లు తెలిసింది. గతంలో లాగా వాహనాలను పోలీస్‌స్టేషన్, ఆర్‌టిఏ కార్యాలయానికి పంపించే అవకాశం లేకపోవడంతో ఆన్‌లైన్ వీసీలో పెద్ద ఎత్తున ఫైన్‌లో నమోదయినట్లు తెలిసింది. అయితే ఖమ్మంరూరల్‌కు చెందిన కొందరు ఆర్‌టిఏ కార్యాలయానికి మాముళ్లు ఇవ్వాలంటూ లారీల యజమానుల ద్వారా అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది.

# విద్యుత్ బస్సుల నిర్వహణను ఆర్టీసీలకే అప్పగించాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బస్సుల విధానంతో తెలంగాణ ఆర్టీసీ సంస్థ రక్షణ, కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని, కార్పోరేట్ సంస్థలు ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణను చేయడం సహేతుకం కాదని వెంటనే విద్యుత్ బస్సుల నిర్వహణ ను ఆర్టీసీ కి అప్పగించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు గురువారం సత్తుపల్లి బస్ డిపో వద్ద సీఐటీయూ నాయకులు ధర్నా నిర్వహించి, జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరావు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డి.ఎం.గురజాల లక్ష్మీ నారాయణకు అందజేశారు. ఈ సందర్బంగా రైతు సంఘం జిల్లా నేత శీలం సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం2019, విద్యుత్ బస్సుల విధానంతో ఆర్టీసీల రక్షణ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెరుగుతుందని తద్వారా సంస్థ విస్తరించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ఆశించామన్నారు. విద్యుత్ బస్సుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వాలు ఆర్టీసీలకు నిధులు సమకూర్చాలన్నారు.ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్ ల సంఖ్యను పెంచాలని,పిఎమ్ఇ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే రెట్రో ఫిట్మెంటు బస్‌లకు కూడా వర్తింప చేయాలని, ఆర్టీసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆర్టీసీ పరిరక్షణ, కార్మిక సమస్యల పరిష్కారం, సంస్థ బలోపేతం కోసం ప్రభుత్వం, యాజమాన్యం సరైన ఆలోచన చేయకపోతే ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సభ్యులు మల్లూరి చంద్రశేఖర్, చప్పిడి భాస్కర్, దాసు, ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు శీలం కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### -పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాస్తారోకో




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గోకినేపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ గురువారం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అనంతరం ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాల ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యా రంగానికి 8.7 శాతం నిధులు కేటాయించారన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామన్నారు. రాస్తారోకో చేస్తున్న వారిని అరెస్టు చేసి ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, శ్రీకాంత్, నర్సింహ, సంజయ్, నందకిషోర్, మహేష్‌బాబు, వేణు, గాంధీ పాల్గొన్నారు.

## తమ్మినేనికి పరామర్శ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం తెల్దారుపల్లిలోని తన నివాసానికి వచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం సీపీఎం సీనియర్ నాయకులు తమ్మినేనిని పరామర్శించారు. విశ్రాంతి తీసుకొని, ఆరోగ్యం కుదుట పడిన తర్వాతా ప్రజా సమస్యలపై గళమెత్తాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, రాయల వెంకటేశ్వరరావు, జాలారు సంగయ్య, మడిపల్లి వెంకన్న, దోనోజు గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురునాధంకు పరామర్శ



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి జూలూరుపాడు మండలం, కాకర్ల గ్రామానికి చెందిన చెంగల గురునాధం ను గురువారం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కాకర్ల గ్రామానికి విచ్చేసి సందర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ఎంఆర్పిఎస్ అండగా ఉంటుందని హామి ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. వారివెంట హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహ మాదిగ, జాతీయ నాయకులు వేపూరి వెంకటేశ్వరావు మాదిగ, జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకత్వం, కొత్తపల్లి సోమయ్య, ఇసంపల్లి కృష్ణ, దేపంగి రమణయ్య, రాయల శ్రీహరి, సలిగంటి బాబు మాదిగ, దాసరి శ్రీనివాస్, దాసరి సారధి, మండల అధ్యక్షులు దెబ్బేందెల సాయి కుమార్, సీనియర్ నాయకులు ఆదాము మోదుగు ప్రభాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఈనెల 28 శనివారం జరగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై భాదవత్ రవి పిలుపునిచ్చారు. జూలూరుపాడు మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ఒక మంచి అవకాశం లభించిందని, 28వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా రాజీ పడదగ్గ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని కోరారు. కేసుల పరిష్కారం కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గించుకోవడానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం రాజీ మార్గమని సివిల్, రాజీ పడ్డ క్రిమినల్ కేసులను ఇరువర్గాల అంగీకారంతో ఇక్కడే ముగించుకోవచ్చని, సమయం ఆదా. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఈ వేదిక ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందని ఎస్ఐ తెలిపారు. కోర్టుల్లో కేసులు ఉన్నవారు అనవసరమైన ఖర్చులు, సమయం వృధా చేసుకోకుండా లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, కేసుల భారం నుండి విముక్తి పొంది, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరారు.

## సన్‌రైజ్ సంస్థ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/ తల్లాడ :** సన్‌రైజ్ సంస్థ వారి సేవలు అభినందనీయమని బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు అన్నారు. తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో సుమన్‌బాబు సోదరి కట్టా జ్యోత్స్న జన్మదినం సందర్భంగా సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో పేదరికంలో ఉన్న సాదం రమ్య తనుజకు జీవనోపాధి కోసం కుట్టుమిషన్‌ను, ఉపాధి అకాశాలు దొరికే వరకు అవసమరయ్యే నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ అవసరమైన వారికి అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం స్ఫూర్తినిచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతిదాస్, సంస్థ ప్రతినిధి శోబన్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలను ప్రతిఒక్క వార్డు సభ్యులు వినియోగించుకోవాలని తహాశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి సూచించారు. గురువారం తల్లాడ రైతు వేదిక నందు వార్డు సభ్యులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన తశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధికి సక్రమంగా ఉపయోగించుకునేలా వార్డు సభ్యులు కీలకపాత్ర పోషించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం జరిగేలా, వేసవికాలం దృష్ట్యా మంచి నీటి కొరత లేకుండా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అంబటి శ్రీధర్ రాజు, ఎంపిఓ ఏనుగుసురేష్‌బాబు, ప్రత్యేక శిక్షకులు జొన్నలగడ్డ పరశురాం, స్థానిక పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కలు, కోతుల బెడద తీవ్రతరం..!

**- అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్**
**- తొలి సమావేశంలో గళమెత్తిన సిపిఐ కౌన్సిలర్లు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలో కుక్కలు, కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తోంది. ముఖ్యంగా 28,30,32 వార్డుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజల భయాందోళనలకు గురిచేస్తున్నాయి. 30వ వార్డులో ఇద్దరు చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేసి కరవడం స్థానిక ప్రజలను భయకంపితులను చేసింది. గాయపడిన చిన్నారులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంత ప్రజలు ఎప్పుడు ఏ కాటు వినాల్సి వస్తుందోనని, ఆందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా కోతులు కూడా ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను లాక్కెళ్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు బైటకు వెళ్లేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా స్పందించి కుక్కల, కోతుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనలు తరచు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**సమస్యలపై సిపిఐ కౌన్సిలర్ల ఏకరువు...**

ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిన అనంతరం మార్చి 13న తొలి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 28,32,30వార్డుల కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, దండి శ్రీజ ప్రధాన సమస్యగా గళమెత్తారు. పందులు, కోతుల స్వైరవిహారం చేస్తూ తమ వార్డుల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై కమిషనర్ చర్యలు తీసుకుంటానని తెలిపి పక్షం రోజులు దాటిన పరిస్థితుల్లో మాత్రం మార్పు రాలేదు. తాజాగా 30వ వార్డులోని ఇద్దరు చిన్నారులు కుక్క కాటుకు గురైన తీరే ఆలసత్వానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ విషయంపై 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు చైర్ పర్సన్ పోకబత్తిని అనిత దృష్టికి సైతం తీసుకువెళ్లినట్లు తెలిపారు. దీనిపై చైర్ పర్సన్ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకుందామని పేర్కొన్నట్లుగా పేర్కొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

**ప్రజాపక్షం/ బోనకల్ :** అన్నదాతలు రక్తాన్ని శ్రమగా మార్చి పంటలు పండిస్తున్నారని, వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కొనుగోలుపై పరిమితిని వెంటనే ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్లి బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ మీదుగా తహాశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ రమాదేవికి అందచేశారు. ఈసందర్భంగా పోతినేని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తే కేవలం ఖమ్మం జిల్లాలోని లక్ష ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారన్నారు. ఎకరానికి 25క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించడం దారుణమన్నారు. నేడు మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది అకాల వర్షాలు వలన పత్తి, మొక్కజొన్న పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన మొక్కజొన్న రైతులను వెంటనే పరిహారం చెల్లించి



ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మొక్కజొన్న పంట పండించే ఐదు మండలాల్లో బోనకల్ మండలం ఒకటన్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మినేని నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్, నాయకులు జొన్నలగడ్డ సునీత, గుడ్డూరి ఉమ, దొండపాటి సత్యనారాయణ, గురవయ్య, బంధం శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు తగ్గడానికి ప్రభుత్వం నిర్ణయాలే కారణం

**ఎస్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానందగౌడ్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి కారణం రాష్ట్రప్రభుత్వ నిర్ణయాలేనని ఉపాధ్యాయసంఘం ఎస్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానందగౌడ్ అన్నారు. మండల కేంద్రం కొణిజర్లలో గురువారం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విద్యాశాఖకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. సెక్రటరీకూడా ఒక్కడే ఉండటంవలన ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నతపాఠశాలలను చూడటం ఇబ్బందికరంతోకూడిందని పేర్కొన్నారు. 33 జిల్లాలకు గాను రెగ్యులర్ డిఈఓలు నలుగురు మాత్రమే ఉన్నారని అడిషినల్ కలెక్టర్లు 4 జిల్లాలకు డిఈఓలుగా పనిచేస్తున్నారని వివరించారు. ములుగు జిల్లాలో పరిశ్రమల అధికారి డిఈఓగా పనిచేస్తున్నారని తెలిపారు. పర్యవేక్షణ అధికారికూడా లేకపోవడంతో కొంతనష్టం జరుగుతుందని తెలిపారు. జిఓ 25 ను సవరించాలని పేర్కొన్నారు. 2024 మార్చి నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సీ, జిపిఎస్, టిఎస్, జిఎల్ఐ సరెండర్ లీవ్‌లుకు సంబందించిన నిధులు బాకాయిలు విడుదల కాలేదన్నారు. పిఆర్సీ కాలపరిమితే 5 సంవత్సరాలు ఉంటుందని అన్నారు. కాబట్టి పిర్సీ నిధులు వెంటనే విడుదల చేయాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 వేలు పైచిలుకు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పిఆర్సీ కమిటిరిపోర్టు రెండున్నర ఏళ్లు దాటినా అమలు చేయడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బిల్లుల సంస్కరణలపేరుతో మంత్రివర్గానికి సబ్‌కమిటి వేశారని ఆకమిటీకి శ్రీధర్‌బాబు చైర్మన్‌గా ఉన్నారని, సీతక్క సభ్యురాలిగా ఉన్నారని అయినా సంస్కరణలు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయుటిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వతరెడ్డి, ఏఐఎస్‌టిఎఫ్ వేముల మాధవరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ కరామత్ ఆలీ పాల్గొన్నారు.

# రూ.560 కోట్లతో భద్రాద్రి దేవాలయ అభివృద్ధి

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం దేవాలయంను రూ.560 కోట్ల తో అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని కోరట్లగూడెం లో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం శ్రీరాముని పూర్తిగా విస్మరించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల ప్రత్యేక దృష్టి తో రూ.560 కోట్ల తో దశల వారీగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. గత పదేళ్ల లో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని రెండున్నర ఏళ్లలో చేస్తుంటే జీర్ణించుకోలేక ఆవాకులు, చీవాకులు పేలుతున్నారని అన్నారు. ఒక్క ఇంటిని, ఒక్క తెల్లరేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులను ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు.లక్షల కార్డులను మంజూరు చేసి ప్రతీ ఒక్కరికి సన్నబియ్యం ను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఏదైనా రిస్క్ జరిగితే రూ.5 లక్షలు ప్రభుత్వం బీమా ఇస్తుందని అన్నారు. రాబోయే రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యానారాయణ మాట్లాడారు...కాంగ్రెస్ ఏ ఒక్కరి చేతిలో బందీగా లేదన్నారు. కష్టపడ్డప్రతీ ఒక్కరిని ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు. సంఘటన,



సృజన్ అభియాన్ లో భాగంగా పార్టీకి కట్టుబడి ఉన్న వారికి పదవులు ఇస్తున్నామని అన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు " సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు బూత్, మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ లో పార్టీ నిర్మాణం పై శిక్షణా తరగతులు జరపనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా నాయకులు దుర్గా ప్రసాద్, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య, కడియాల నరేష్, పాకనాటి కన్నా రెడ్డి, మార్తి కోటి, నల్లాని మల్లిఖార్జునరావు, వివిధ పంచాయతీల సర్పంచ్ లు బోయిన వేణు, కట్టెకోల నాగార్జున, దుద్దెల పవన్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన నరసాపురం రోడ్డు..!

**-వర్షాలతో నిలిచిన నీరు..వాహనదారుల ఇబ్బందులు**



**ప్రజాపక్షం/ములకలపల్లి :** మండలంలోని జగన్నాధపురం పంచాయితీ పరిధిలో జగన్నాధపురం నుండి నరసాపురం గ్రామం వరకు ఉన్న పంచాయితీ రోడ్డు అధ్వానంగా మారింది. ముఖ్యంగా నల్లివారిగూడెం నుండి నరసాపురం వరకు రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రోడ్డుపై మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిపోయి వాహనదారులు ప్రయాణం చేయడం కష్టంగా మారింది. ఈ రోడ్డు నిర్మించిన పదేళ్లకు పైగా కావడంతో తారు పూర్తిగా ఊడిపోయి మట్టి రోడ్డును తలపిస్తోందని స్థానికులు తెలిపారు. ఈ మార్గం ద్వారా చింతపేట, తొగ్గూడెం గ్రామాల ప్రజలు కూడా రాకపోకలు సాగిస్తుంటారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రావడానికి కూడా అరగంటకు పైగా సమయం పడుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొమురం భీమ్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడంపై ఆగ్రహం

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి :** గిరిజన ప్రాంతంలో గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన గిరిజన యోధుడు కొమురం భీమ్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవడంపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. గత సంవత్సరం స్థానిక గిరిజనులు కొమురం భీమ్ విగ్రహ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించగా, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని ఆ కార్యక్రమాన్ని నిలిపివేశారని తెలిపారు. గిరిజనుల చరిత్ర, గౌరవాన్ని ప్రతిబింబించే విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవడం గిరిజనుల మనోభావాలను దెబ్బతీయడమేనని వారు విమర్శించారు. అదే సమయంలో కొమురం భీమ్ కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలంలో ఒక గిరిజనేతరుడు గృహ నిర్మాణం చేపడుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. విగ్రహ నిర్మాణ్ని అడ్డుకున్న అధికారులు అదే స్థలంలో జరుగుతున్న అనధికార నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేయడం లేదని గిరిజన సంఘాలు ప్రశ్నించాయి. ఈ ద్వంద్వ వైఖరి వెనుక ఎవరి ప్రభావం ఉందో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొమురం భీమ్ విగ్రహ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని, కమ్యూనిటీ



హాల్ స్థలంలో జరుగుతున్న అనధికార గృహ నిర్మాణాన్ని నిలిపివేసి స్థలాన్ని రక్షించాలని కోరారు. గిరిజనుల హక్కులు, గౌరవాన్ని కాపాడే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సంఘాలు, ప్రజాసంగాలు కలిసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్, ఏడూళ్ల రమేష్, గొగ్గల గాదెరాజు, వెంకటకృష్ణ, వినోద్, సురేష్, సర్వేష్, రామకృష్ణ, రవి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్సీ హెల్త్ టెస్టుల పేరుతో కోట్లు సొమ్ము స్వాహా చేస్తున్నారు..

**ప్రజాపక్షం/ బోనకల్ :** సిఎస్సీ పేరుతో లేబర్ కార్డులు పొందిన భవన ఇతర నిర్మాణ కార్మికుల ఇళ్ల వద్దకు పని ప్రదేశాల వద్ద రక్త పరీక్షలు చేస్తూ తప్పుడు రిపోర్టులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, బోనకల్ మండల కన్వీనర్ నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండలంలో పలు భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాల్లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత హెల్త్ టెస్టులు అంటూ బోర్డు నుండి కోట్ల రూపాయల ధనాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సిఎస్సీ సంస్థతో ప్రభుత్వం చేస్తున్న చీకటి ఒప్పందాన్ని వెల్ఫేర్ బోర్డులో ఈ పథకాల పేరుతో ప్రైవేట్ ఇనూరెన్స్ సంస్థకు కట్టబెట్టి కోట్ల రూపాయల ప్రీమియం చెల్లించటం సరికాదన్నారు. తక్షణమే ఈ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ వేయాలని, ప్రసూతి వివాహ సమయంలో అందే కానుక 30వేల రూపాయల నుండి లక్షరూపాయలు పెంచాలని,



సహజ మరణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 30న జరిగే చలో హైద్రాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు ఎస్కే బుజ్జి, గుంటి శ్రీను, ఎస్కే మీరా, బంధం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కు కొవ్వొత్తులతో ఘన నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి :** విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజా సంఘాలు, పీవైఎల్ ఆధ్వర్యంలో సింగరేణి మండలం మాదారం గ్రామంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, భగత్ సింగ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌వి రాకేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గుగులోత్ తేజ నాయక్, వేములపల్లి వీరన్న, పీవైఎల్ నాయకులు కోయిల ఉమామహేష్, కుమ్మరికుంట్ల నరేష్, కల్తి లక్ష్మీ నారాయణ, తాటి కృష్ణ, వేములపల్లి రమేష్, తిరుమలగిరి ప్రసాద్, పూనం శ్రీను, ఈసం రాంబాబు, కోయిల వెంకన్న, సేవగాని నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగని మూగజీవాల మృతి



**ప్రజాపక్షం/ములకలపల్లి :** మండలంలో విస్తారంగా సాగు చేస్తున్న సీడ్ మొక్కజొన్న పంట కారణంగా మూగజీవాలు మృతి చెందుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీలు సూచించిన విధంగా ఈ పంటలో ఆడ, మగ విత్తనాలు వేయడంతో కొంతకాలం తరువాత మగ మొక్కజొన్న చెట్లను తొలగించాల్సి వస్తుంది. అయితే రైతులు ఆ తొలగించిన మగ మొక్కజొన్న మొక్కలను పశువులకు మేతగా వేయడంతో అవి మృత్యువాత పడుతున్నట్లు తెలిసింది. వాటిని పశుగ్రాసంగా ఉపయోగించవద్దని స్థానిక పశువైద్యాధికారి రామకృష్ణ పలుమార్లు రైతులకు సూచించినప్పటికీ కొందరు రైతులు పట్టించుకోవడం లేదని తెలిపారు. దీంతో ప్రతి రోజూ పశువులు మృతి చెందుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంత జరుగుతున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్స్ కంపెనీ ప్రతినిధులు స్పందించకపోవడం గమనార్హమని స్థానికులు పేర్కొంటున్నారు.

## మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి :** రైతులు పండించిన మొక్కజొన్న, వరి పంటలకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గురువారం సింగరేణి తహసీల్దార్‌కు పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్‌లో పత్తి, మిర్చి దెబ్బతినడంతో రైతులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరితో పాటు మొక్కజొన్నకు కూడా బోనస్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు తలారి దేవ ప్రకాష్, పాసిని నాగేశ్వరరావు, ఈసం వెంకటేశ్వర్లు, అరేం రవి, భూక్య మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ నియోకవర్గాలను నిర్లక్ష్యం చేయొద్దు



**ప్రజాపక్షం/కారేపల్లి :** జిల్లా మంత్రులు తమ సొంత నియోజకవర్గాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ గిరిజన నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ విమర్శించారు. గురువారం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. సదస్సులో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రూ 9,000 కోట్ల అంచనాతో ఉన్న ప్రాజెక్ట్‌కు బడ్జెట్‌లో కేవలం రూ 336 కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. వైరా, ఇల్లందు ఎంఎల్‌ఏలు గిరిజన ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు గళం విప్పాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలకు నిధులు కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం,సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, బాదావత్ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు ముళ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, కేసాగని ఉపేందర్, ఏడుకొండలు, రాంబాబు, విశ్వనాథపల్లి ఉప సర్పంచ్ ధన్నం, సైదులు, నిర్వాసితుల సంఘం నాయకులు షరీఫ్, సంగెం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి బొమ్మగాని ధర్మభిక్షం

**- సంతాపసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల**



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ప్రజల మనిషి బొమ్మగాని ధర్మభిక్షమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో కల్లుగీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మగాని ధర్మబిక్షం 15వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే జాతీయ బావాలు అలవర్చుకున్న చైతన్య శీలి ధర్మబిక్షం అన్నారు. ఒక చేత్తో దానం అడుగుతూ మరోచెత్తో విద్యాదానం చేస్తూ పేద విద్యార్థులకు వసతిగృహం నిర్వహిస్తూ పేరుగాంచారన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తుది శ్వాసవరకూ ఎనలేని పోరాటాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. సాయుధ పోరాట యోధునిగా పలుసర్యాయాలు జైలు జీవితం అనుభవించారన్నారు. మూడు సార్లు ఎంమ్మెల్యేగా రెండు సార్లు ఎంపీగా పనిచేశారన్నారు. భారతప్రభుత్వం చేత తామపత్ర గ్రహిత అందుకోవడంతో పాటు పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారన్నారు. ధర్మబిక్షం స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దూసరి శ్రీరాములు, రాష్ట్ర గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ, రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, యనాలి సాంబశివరెడ్డి, గీతపనరివారల సంఘం జిల్లా నాయకులు బంధం నాగేశ్వరరావు, చేబ్రోలు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అక్రమ రవాణా నివారణకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/ తల్లాడ :** ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్‌కి మానవ అక్రమ రవాణాపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సిడిపిఓ నిర్మలజ్యోతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద నేరంగా ఉందని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్న అంగన్వాడీ టీచర్స్ అందరికి అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యుక్త వయస్సు బాలికలు ప్రేమ పెళ్లి, ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. జీవితంపై ఎలాంటి అవగాహన లేక పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నారని, అక్కడ ఎన్నో బాధలు అనుభవించి వ్యాధుల బారిన పడి చివరికి మరణిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఎదైనా ఆపద వస్తే వెంటనే 100, 1098, 1930 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. బలరామకృష్ణ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ప్రజ్వల మాట్లాడుతూ పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు



32500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లా మహిళా సాధికారిత కేంద్రం మేనేజర్ సుప్రీన్ మాట్లాడుతూ మహిళలు గృహ హింసకు గాని వరకట్నం వేధింపులకు గాని పని ప్రదేశంలో లైంగిక దాడికి గురైతే 181 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సఖి కేంద్రాన్ని సంప్రదిస్తే న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సత్యవతి, రత్నకుమారి, ప్రజ్వల సిబ్బంది సురేస్‌కుమార్, అనిల్‌కుమార్, తల్లాడ మండలంలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటిచూపు కీలకం : ఏసిపి



**ప్రజాపక్షం/ తల్లాడ :** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైందని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్ధవంతంగా నడపగలుగుతారని వైరా ఏసిపి సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా వైరా ఏసిపి పర్యవేక్షణలో తల్లాడ హైవేలో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పటల్ సహకారంతో తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈశిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమంతప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎస్సై వెంకటప్రసాద్, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డాకు పరామర్శ



**ప్రజాపక్షం/వైరాః** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావుకు ఇటీవల మోకాలుకు గాయం కావడం వలన శస్త్రచికిత్స జరిగింది. శస్త్రచికిత్స చేయించుకున్న వరప్రసాద్‌ను గురువారం రాష్ట్ర సంఘ అధ్యక్షులు సదానందగౌడ్ వైరాలో వారి నివాసంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర సంఘ పూర్వ అధ్యక్షులు పర్వతరెడ్డి, జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి కరామత్ అలి, వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు, జిల్లా సంఘ పూర్వ అధ్యక్షులు వేముల మాధవరావు, వైరా సంఘ బాధ్యులు బోస్, బాబు, కరుణాకర్, రాము, లక్ష్మీ, ఇంద్రాణి, అశోక్‌కుమార్, ఐజాక్ పాల్గొన్నారు.

## ఎవ్రీ చైల్డ్ కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్





**ప్రజాపక్షం/వైరాః** సబ్ కలెక్టర్, కల్లూరు ఆర్‌డివో కల్లూరు అజయ్ యాదవ్ వైరా మండలం గన్నవరం ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్‌చే సూచించబడిన ఎవ్రీ చైల్డ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సబ్ కలెక్టర్, ఆర్‌డివోకి వైరా మండలంలో ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమంలో భాగంగా అడాప్షన్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను విడిగా గ్రూపులుగా చేసుకొని సామర్థ్యాల పెంపునకు కృషి చేయాల్సిందిగా సూచించారు. ప్రాథమిక పాఠశాల గన్నవరం నందు విద్యార్థులను పరిశీలించి తగు అభ్యసన సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యాన్ని బాధ్యతారాహిత్యాన్ని గుర్తించి మందలించడం జరిగింది. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంపై అధికారులకు తెలియజేయాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఉపాధ్యాయులు ఎటువంటి సెలవులు పెట్టకుండా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి అదనపు సమయం తీసుకొని తగు విద్య సామర్థ్యాలను పెంపొందించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మండల నోడల్ అధికారి జి.మాధవరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, సిఆర్పిలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు నిధి ఆప్ కె నికట్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నేడు నిధి ఆప్ కె నికట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పిఎఫ్ కమిషనర్ వైవి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం వద్ద జివి మాల్‌లో శుక్రవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిధి ఆప్ కె నికట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ వరంగల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో తమ పరిధిలోని సంస్థల యాజమాన్యం, ఉద్యోగులు, పింఛన్ దారుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు ఆన్‌లైన్ సేవల విధి విధానాలు, కొత్త సంస్థల యజమానుల పరిచయాలు, సంస్థల యజమానులకు ఆన్‌లైన్ సేవల విధి విధానాలు, పెన్షనర్ల సమస్యలు జీవన ప్రమాణాల సేవలు, పిఎం వికసిత్ భారత్ రోజ్ ఘర్ యోజన పై అవగాహన కల్పించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# ఎస్‌బిఐటిలో ఆరోహన్ వేడుకలు ప్రారంభం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి కళాశాలలో వార్షికోత్సవ సందర్భంగా ఆరోహన్ వేడుకలు ప్రారంభమైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం విద్యార్థులు, అధ్యాపకులు ఆట పాటలతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతియేటా నిర్వహించేవిధంగానే ఈ ఏడాది కూడా మూడు, నాలుగు తేదీలలో ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ టెక్నికల్ ఫెస్ట్ విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఒక మంచి వేదిక అన్నారు. శారీరక, మానసిక వికాసానికి సృజనాత్మకతను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు సైతం ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని మరింత శోభను చేకూర్చారని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మూడు, నాలుగు తేదీల్లో ఆరోహన్ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు ఎక్స్‌పో టెక్నికల్ ఈవెంట్స్‌తో పాటు వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరిన విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాల ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్స్‌ను విడుదల చేయాలని, బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. దీనిని ఖమ్మం జిల్లా తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళనను నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు, సుశాంత్, త్రినాథ్, లోకేష్, గోపి, రోహిత్‌కుమార్, శ్యామ్, మనోజ్, వెంకటేష్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్‌గా రంగా జనార్ధన్‌రెడ్డి



**ప్రజాపక్షం/వైరాః** భద్రాచలం రామాలయం ట్రస్ట్ బోర్డు ఉత్సవ కమిటీ మెంబర్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా వైరాకి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు రంగా జనార్ధన్‌రావును నియమించారు. ఈ సందర్భంగా రంగా జనార్ధన్‌రావు నా మీద నమ్మకంతో భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, జిల్లా మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణకు, మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/వైరాః** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక తహశీల్దార్ కారాయలయం వద్ద సిపిఎం ఆద్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వ్యవసాయ పంటలపై రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదని, వ్యవసాయ శాఖామంత్రి మన జిల్లాలో ఉన్నప్పటికీ రైతులకు ఏ విధమైన ప్రయోజనం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మచ్చా మణి, బాణాల శ్రీఇనవాసరావు, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్‌పాషా, కామినేని రవి, మల్లెపాటి రామారావు, బెజవాడ వీరభద్రం, బాణాల కృష్ణమాచారి, మాడపాటి మల్లికార్జునరావు, నల్లమల కోటేశ్వరరావు, ముత్తమాల విజయరాజు, పాపగంటి రాంబాబు, మాదినేని శ్రీనివాసరావు, గుత్తా వాసు తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి నవమి శోభ

**-రాములోరి కళ్యాణానికి ముస్తాబైన స్థంభాద్రి**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరానికి నవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శుక్రవారం నిర్వహించేందుకు పలు రామాలయాలు ముస్తాబయ్యాయి. భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం తరహాలో ఖమ్మంలో కూడా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరంలోని ఇందిరానగర్, పర్ణశాల రామాలయం, జలాంజనేయ స్వామి ఆలయం, గాంధీచౌక్ రామాలయం, ఎన్నెస్పి రామాలయం, మిషన్ ఆసుపత్రి వద్ద రామాలయం, కమాన్ బజార్‌లోని రామాలయం, రైల్వే స్టేషన్ రామాలయం, పాండు రంగాపురం రామాలయాల్లో సీతారాముల కళ్యాణానికి సంబంధించి ఏర్పాట్లు చేశారు. వేసవి దృష్ట్యా భక్తులకు పలు ఆలయాల వద్ద తాటాకు చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఆలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉగాది పండుగ రోజు నుంచి ఇందిరా నగర్ పర్ణశాల వద్ద శ్రీరామ నవమి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భద్రాచలం తరహాలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నారు. రామాలయాలతో పాటు ఖమ్మం నగరంలోని పలు ఆంజనేయ స్వామి దేవాలయాలు, పలు ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. పలు ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా రఘునాథపాలెం మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి సందర్భంగా రాములోరి కళ్యాణానికి ఆలయాలన్ని ముస్తాబయ్యాయి. పలు గ్రామాల్లో రామాలయాలతో పాటు ఇతర ప్రాంతాల్లో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**కళ్యాణానికి ఆలయాలు సిద్ధం...**

శ్రీ సీతారాముల కళ్యాణానికి ఆలయాలు సిద్ధమయ్యాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆలయాలను సిద్ధం చేశారు. గ్రామ గ్రామాన వాడవాడలా కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వైరా మండలం పులిగొండ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం వద్ద భారీ ఏర్పాట్లు చేశారు.

# శ్రీరామనవమి ఉత్సవ కమిటిలో చోటు..!

**-మండలం నుంచి ఇరువురు కమిటి సభ్యులుగా నియామకం**
**-రామదాసు జన్మస్థలంకు ప్రాధాన్యత పట్ల సంతోషం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భద్రాచలం దేవస్థానం వద్ద జరిగే శ్రీరామనవమి వేడకలు విజయవంతంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. మొత్తం 14 మందితో ఉత్సవ కమిటిని నియమించారు. 26 నుంచి 29 వరకు కేవలం నాలుగు రోజుల పాటు ఈ పదవిలో ఉంటారని, శ్రీరామనవమి వేడుకలు శాంతియుతంగా జరిగేలా చూడటానికి ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. వీరిలో భక్తరామదాసు జన్మస్థలం (నేలకొండపల్లి మండలం) కు ప్రాధాన్యత కల్పించారు. ఇద్దరు కు స్థానం కల్పించారు. నేలకొండపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు "దోసపాటి చంద్రశేఖర్ కు ఉత్సవ కమిటి సభ్యుడు గా నియమించారు. అదే విధంగా మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దండా సత్యనారాయణ ను ఉత్సవ కమిటి సభ్యులు గా నియమించారు. అయితే పార్టీకి విధేయులుగా ఉన్న నాయకులకు గుర్తింపు ఇచ్చారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ హాయంలో నేలకొండపల్లి కి చెందిన వంగవీటి పెద్ద కృష్ణారావు గత 30 ఏళ్ల క్రితం ట్రస్టు సభ్యులు గా పని చేశారు. తాజాగా తరువాత ఇరువురు ను ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించారు. ఈసందర్భంగా కమిటి సభ్యులుగా నియమితులైన దండా సత్యనారాయణ, శేఖర్ లు మాట్లాడారు. శ్రీరామనవమి కళ్యాణ వేడుక ను దగ్గర ఉండి చేయించేందుకు ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించిన ప్రభుత్వం కు, మంత్రులకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాజేశ్వరపురంలో దండా సత్యనారాయణ ను యువజన కాంగ్రెస్ నాయకులు పగిళ్ల పృధ్వీ, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్ లు ఘనంగా సన్మానించారు.

## ముందస్తు జాగ్రత్తలతో రోడ్డుప్రమాదాల నివారణ

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదా తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మూడోవిడత 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మిర్చి మార్కెట్ లో ట్రక్కు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంతో పాటు మరణాలు తగ్గించవచ్చన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధృడమైన సంకల్పంతో ఆరైవల్..అలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే కాకుండా అందరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రచారం చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కారు డ్రైవర్లు సీటుబెల్ట్ పెట్టుకోకపోడం, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సిగ్నల్ జంప్, స్టాప్‌లైన్ దాటడం, ఓవర్‌లోడ్, రంగ్‌రూట్‌లో డ్రైవింగ్, ఎడమవైపు నుంచి ఓవర్‌టేక్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృషిపెట్టామని సిఐ తెలిపారు.

## పాల్వంచలో మేయర్ పర్యటన



**ప్రజాపక్షం/పాల్వంచ :** అధికారులు సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. పాల్వంచలోని 42వ, డివిజన్‌లో గురువారం స్థానిక కార్పోరేటర్‌లతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా స్థానిక సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకొన్నారు.డ్రైనేజీలు, తాగునీటి వసతులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులు నిర్వహించి మురుగుతో పూడిపోయిన డ్రైనేజీలను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణ చందర్‌రావు, డిప్యూటి మేయర్ సిరిపురపు లలిత కుమారి, 44, 42, 7వ, డివిజన్ కార్పోరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, దున్నపోతుల మణి, సింధు తపస్వి, 5వ, డివిజన్ సిపిఐ ఇంచార్జి ఆలపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యూయేషన్ డే వేడుకలు




**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ నందు గురువారం గ్రాడ్యూయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్‌బేబీ మెడల్స్, ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల మక్కువ పెంచుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొవిన్షియల్ సుపీరియల్ సిస్టర్ సునిచాకో, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ రమేష్, స్కూల్ హెచ్‌ఎం సిస్టర్ ఆన్‌బేబి, కరస్పాండెంట్ సిస్టర్ మేరిథామస్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి, ప్రైమరీ కోఆర్డినేటర్ సిస్టర్ ఎలోసి థామస్, స్కూల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో అడిషనల్ డీఆర్డీఓ సమీక్ష



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల కేంద్రమైన నేలకొండపల్లిలో గురువారం అడిషనల్ డీఆర్డీఓ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నేలకొండపల్లి మరియు ముదిగొండ మండలాల అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సిబ్బందితో చర్చించారు. వ్యాపార ప్రణాళికలు, యూనిట్ గ్రౌండింగ్‌పై దిశానిర్దేశం చేశారు. స్థానిక ఓ.ఎస్.ఎఫ్ బ్లాక్ సిబ్బంది, బిడిఎస్ పి లు, మెంటార్లు, ఏపీఎంలు మరియు సీసీల మేనేజ్‌మెంట్ కమిటీతో జరిగిన ఈ సమావేశంలో అడిషనల్ డీఆర్డీఓ కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార ప్రణాళికల రూపకల్పన, డిపిఆర్ ల తయారీలో ఖచ్చితత్వం, మరియు యూనిట్ గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పథకాల అమలులో జాప్యం లేకుండా చూస్తూ, క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం, అడిషనల్ డీఆర్డీఓ స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులు నిర్వహిస్తున్న స్త్రీ జిరాక్స్ సెంటర్ ను సందర్శించారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. వారి ఆత్మవిశ్వాసాన్ని అభినందిస్తూ, తోటి వారికి వారు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాస్, సీసీ నవీన్, నేలకొండపల్లి ఏపీఎం సురేందర్, సీసీ పెరుగు మల్లయ్యతో పాటు రెండు మండలాలకు చెందిన అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హోరాహోరీగా కబడ్డీ పోటీలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల కేంద్రంలో జరుగుతున్న కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. నేలకొండపల్లి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం, నల్లగొండ, భద్రాధి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల స్థాయిలో జరుగుతున్న కబడ్డీ పోటీలు రసవత్తరంగా మారాయి. శుక్రవారం నాలుగు జిల్లాల జట్టు మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ పోటీలను క్రీడాకారులు ఆసక్తిగా తిలకించారు. ముగింపు పోటీలు ఉత్కంఠతగా సాగే పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్. జెర్రిపోతుల అంజని, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, నిర్వహాకులు పంచాయతీ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె నరేష్, కాసాని సందీప్ సోడెపొంగు ప్రశాంత్, రాయపూడి రోహిత్ నాథ్, తోట వాసు, చింతమళ్ల వెంకటేష్, కె.రమేష్, మహేష్, కొడిరెక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఎంపి, ఎంపిపి నిధులతో మంజూరైన నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు గురువారం శంకస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.5లక్షలు, ఎంపి నిధులు రూ.10లక్షలు, ఎంపిపి నిధులు రూ.2లక్షలతో నూతన సిసి రోడ్ల పనులకు గ్రామ సర్పంచ్ కోట కన్నమ్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కోట రాంబాబు, ఎఎంసి డైరెక్టర్ వేమిరెడ్డి అనురాధ, ఉపసర్పంచ్ ముక్కెర సందీప్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నంద్రు బాబురావు, క్లస్టర్ ఇంచార్జిలు కడియం శ్రీఇనవాసరావు, నందిగామ సదీప్, దేవరకొండ రాజీవ్‌గాంధీ, ముక్కెర సంజీవ్‌రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారానే ఇసుక కూపన్లు మంజూరు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈ నెల 31వ తేదీ నుండి మాన్యువల్ ఇసుక కూపన్లు ఇవ్వబడవని, మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక కూపన్లు మంజూరు చేయడం జరుగుతుందని తహశీల్దార్ మన్నె ఉషాశారద తెలిపారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక సరఫరాకు మాన్యువల్ ఉండదని, ఆన్‌లైన్ ట్రాన్సిట్స్ పాస్ సిస్టం(ఓటిపిఎస్) మన ఇసుక వాహనం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరూ కూడా బ్యాంకులో డిడిలు తీయవద్దని, ఆ కూపన్లు చెల్లవని తెలిపారు. ఇసుక ఎంత కావాలో గ్రామ కార్యదర్శి నిర్ధారిస్తే తహశీల్దార్ పర్యవేక్షణలో ఆన్‌లైన్ ద్వారానే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి భిన్నంగా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చావలి

**ప్రజాపక్షం/ మధిర :** మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు ప్యానల్ విజయం సాధించింది. ఆయన ప్యానెల్‌లో పోటీ చేసిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడు ప్రధాన పదవులు చావలిరామరాజు ప్యానెల్ కైవసం చేసుకుంది. ప్రధాన కార్యదర్శిగా కోట జ్ఞానేష్, ఉపాధ్యక్షులుగా సునీత విజయం సాధించారు. మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 39ఓట్లు పోల్ కాగా అధ్యక్షులుగా పోటీ చేసిన చావలి రామరాజుకి 24ఓట్లు కావూరి రమేష్‌కి 15ఓట్లు వచ్చాయి. 9ఓట్లు మోజార్టీతో రామరాజు అధ్యక్షులుగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పోటీచేసిన కోట జ్ఞానేష్‌కి 25ఓట్లు రాగా ఆయన ప్రత్యర్ధి పల్లపోతు కృష్ణరావుకి 14ఓట్లు వచ్చాయి. 11ఓట్ల మెజార్టీతో కోట జ్ఞానేష్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పోటీ చేసిన సునీతకి 22ఓట్లు రాగా ఆమె ప్రత్యర్ధి భైరవభట్ల వెంకటరమణకి 17ఓట్లు వచ్చాయి. దీంతో ఆమె 5ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన చావలి రాములురాజును, ఇతర పాలకవర్గాన్ని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

# కార్పొరేట్ల మిత్రుడు ప్రధాని మోడీ




**-సిద్ధాంతానికి చావు లేదు**
**-వ్యవసాయ రంగ పరిరక్షణకు సమరశీల పోరాటాలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను పట్టించుకోకుండా కార్పొరేట్ల మిత్రుడిగా వ్యవహరిస్తున్నాడని అమెరికాకు తలొగ్గడంలో కార్పొరేట్లదే పాత్ర అని ఏఐకెఎంఎస్ నేతలు ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ దేశాన్ని కార్పొరేట్లు శాసిస్తున్నారని ఇప్పుడు కార్పొరేట్ల కన్ను వ్యవసాయ రంగంపై పడిందని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీస మద్ధతు ధర, అమెరికాతో వాణిజ్య ఒప్పంద రద్దు, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు రద్దు తదితర అంశాలపై సంయుక్త కిసాన్ మోర్చాతో కలిసి పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ రంగం మోడీ పాలనలో కుదేలవుతుందన్నారు. విబిజి రాం జీ చట్టాన్ని ఏఐకెఎంఎస్ కేంద్ర కార్యవర్గం తీవ్రంగా నిరసించిందని, పాత చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసిందని వెంకట్రామయ్య తెలిపారు. ఉపాధి హామీలో 120 రోజుల పని దినాల హామీ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త విద్యుత్ బిల్లులో భాగంగా ప్రీ పెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తారని దీనిని భారత రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, విత్తన చట్టాన్ని రద్దు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం ట్రంప్‌తో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని, దిగుమతుల పై సుంకాన్ని తీసివేయడం, ఎగుమతులపై 2.5 శాతం ఉన్న పన్నును 18 శాతానికి పెంచడం, వ్యవసాయ రంగ వ్యతిరేక చర్యగా వెంకట్రామయ్య అభివర్ణించారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడం లేదని ప్రకటించిన వాటికి సంబంధించి అమలు చేయడం లేదని ఏఐకెఎంఎస్ ఆరోపిస్తుందని మద్ధతు ధర ప్రకటన అమలు కోసం పోరాటాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేశాన్ని రక్షించండి వ్యవసాయ రంగాన్ని కాపాడండి అనే నినాదంతో ఈ ఏడాది సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో అఖిల భారత కిసాన్ సభ నిర్వహించాలని జాతీయ కార్యవర్గం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో ఏఐకెఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశీష్‌మిట్టల్, కార్యదర్శి రవీంధర్ సింగ్ పాటియాలా, నాయకులు సుశాంత్ జా, రామ్ బిక్స్, నిర్భయ్ సింగ్, బాలచంద్రన్ సదంగి, దుర్గా ప్రసాద్, జితేందర్ సింగ్, వీరాలాల్, కోటేశ్వరరావు, న్యూడెమోక్రసీ నేత ఆవునూరి మధు, బజ్జూరి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** గూడు లేని ప్రతి పేదవాడికి సొంతటికల చిరకాల స్వప్నమని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందిస్తున్న ఐదు లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలియజేశారు. మండల పరిధిలోని ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులతో ఆయన నేరుగా మాట్లాడుతూ, ఇంటి నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణాన్ని వేగంగా చేపడితే వెంటవెంటనే ఇంటి బిల్లును లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తుందని లబ్ధిదారులకు తెలియజేశారు. తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 802 ఇండ్లు మంజూరు కాగా 736 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని 70 శాతం ఇల్లు నిర్మాణం పూర్తి అవుతున్నాయని అతి త్వరలో గృహప్రవేశాలు జరుగుతాయని సంబంధిత అధికారులు ఆయనకు తెలియజేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో గృహప్రవేశాలు జరిగే విధంగా అధికారులు ఇందిరమ్మ ఇండ్లను వేగంగా పూర్తి చేసేందుకు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇండ్ల పురోగతిని మండల అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని వేగంగా ఇండ్ల నిర్మాణం జరిగే విధంగా చూడాలని లబ్ధిదారులకు సరైన సమయంలో బిల్లులు చెల్లించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. బేస్ మట్టం లెవెల్ లో ఉన్న ఇండ్లకు సంబంధిత పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక చేయూత కల్పించామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ఇందిరమ్మండ్ల నిర్మాణాన్ని చేపడుతుందని అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో తమ వంతు బాధ్యతగా ఇండ్లు నిర్మాణం త్వరతిగతిన పూర్తి అయ్యేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, హౌజింగ్ డిఇ జగ్రాం, ఏఇ నవ్య, పంచాయతీ కార్యదర్శి, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా నూతన బడ్జెట్




**వైరా మున్సిపాలిటీ బడ్జెట్ రూ.32.63 కోట్లు : డాక్టర్ కాపా చంద్రకళ**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 202627 బడ్జెట్ సమావేశం గురువారం వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ నూతన బడ్జెట్‌ను మున్సిపల్ అధికారులు ప్రవేశపెట్టారు. 202627 సంవత్సరానికి గాను రూ.32కోట్ల60లక్షల బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష బడ్జెట్‌ను ఉద్దేశించి వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌తో కలిసి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేకూర్చి వైరా మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు పోయే విధంగా ఉంచడమే ధ్యేయంగా ఈ బడ్జెట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని చంద్రకళ అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా మరింత మెరుగైన పాలనను అందించడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసమే ప్రతి రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుంది. అదేవిధంగా మున్సిపల్ ఆదాయాన్ని పెంచే విధంగా నూతన పాలకమండలి సభ్యులు అందరం కలిసి సరికొత్త ఆలోచనతో వైరా మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచేందుకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా వైరా మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని చైర్‌పర్సన్ చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గురులింగం, శానిటేషన్ అధికారి వీరన్న, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం 202627 సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కమీషనర్ గురులింగం మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు రూ.32కోట్ల63 లక్షలతో బడ్జెట్ ప్రణాళిక ఏర్పాటు చేసి మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గంతో ఆమోదింపచేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక గ్రాంట్ తెప్పించి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క , ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సారథ్యంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కమీషనర్ గురులింగం, వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా యడ్లపల్లి

**-కార్యదర్శిగా కొప్పుల రవికుమార్**





**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా యడ్లపల్లి రమేష్ గెలుపొందారు. ఖమ్మం బార్ అసోసియేషన్‌కు గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు పోలింగ్ జరగగా 981 ఓట్లకు గాను 855 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో ముగ్గురు పోటీ పడగా ప్రధాన పోటీ యడ్లపల్లి రమేష్, కిష్టఫర్ మధ్య సాగింది. 349 ఓట్లు సాధించి యడ్లపల్లి రమేష్ విజయం సాధించగా ప్రధాన కార్యదర్శి కొప్పుల రవికుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జే. శేఖర్‌రాజ్ తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులు మినహా మిగిలిన పదవులన్ని ఏకగ్రీమైన విషయం విధితమే.

# ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్‌లో నాలుగు అప్రెంటీస్‌షిప్ కోర్సులు

**ప్రజాపక్షం/ఖమ్మం :** విద్యా సంవత్సరం (2026 27) నుండి స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో నాలుగు అప్రెంటీస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ కోర్సులను దోస్త్ 2026ద్వారా అందుబాటులోకి రానున్నాయని ప్రిన్సిపాల్ మహ్మద్ జాకీరుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. బియస్సి ఫిజికల్ సైన్స్, గ్రాఫిక్ డిజైన్, డిజిటల్ అడ్వటైజింగ్, బిబిఏ రిటైల్ ఆపరేషన్స్, బియస్సి హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, బీకాం, బిఎఫ్ఎస్ఐ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతి కోర్సులోనూ 60 సీట్లు ఉంటాయని డిగ్రీ చదువుతూనే పరిశ్రమలో అనుభవం, స్టైఫండ్ పొందేలా ఈ కోర్సుల్లో అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ జాకీరుల్లా తెలిపారు.

# గన్నవరం పాఠశాల ఉపాధ్యాయులకు షోకస్ నోటీసులు



**ప్రజాపక్షం/వైరా:** విద్యార్థులకు విద్యను బోధించడంలో సమయపాలన పాటించడం లేదు అంటూ వైరా మండలం గన్నవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు షోకస్ నోటీసులు జారీ చేయాలని సబ్ కలెక్టర్ కల్లూరు ఇంచార్జి ఆర్‌డివో అజయ్‌యాదవ్ మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. గురువవారం గన్నవరం ప్రాధమిక పాఠశాలలో ఎనీ చైల్డ్ కార్యక్రమం పరిశోధనలో భాగంగా పాఠశాలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమయపాలన పాటించకుండా ముందుగానే విద్యార్థులను భోజనానికి పంపించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యను బోధించడంలో కూడా సరైన నైపుణ్యం చూపించడం లేదు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే మండల విద్యాశాఖ అధికారితో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతకు షోకస్ నోటీసుల జారీ చేయాలంటూ ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ సరైన విద్యాబోధన అందించడం పట్ల నిర్లక్ష్యం వహించిన వారి నివేదికను తయారు చేసి జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యగా ఉన్నారని వారి విధివిధానాలు సక్రమంగా లేవని ఆదేశించినట్లు సమాచారం. మండల విద్యాశాఖ అధికారి నుండి పూర్తి నివేదిక వచ్చిన తర్వాత సమయపాలన పట్ల విద్యా బోధన పట్ల నిర్లక్ష్యంగా వహించిన వారి పట్ల చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

# పిండిప్రోలులో ఆధ్యాత్మిక శోభ



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది. ఎంతో మహోన్నత చరిత్ర కలిగిన సీతారాములు వందల సంవత్సరాల క్రితమే ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం లో స్వయంగా సీతారాములు అయోధ్య నగరాన్ని విడచి భద్రాచలం లో నడయాడిన స్థలంగా గుర్తించి అప్పటి రామదాసు ప్రజల సహకారంతో రామాలయాన్ని నిర్మించారు. అదే ఆనవాళ్ళతో తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి పిండిప్రోలు గ్రామ సమీపంలోని తిరుపతమ్మ దేవాలయం వద్ద శ్రీరామ పాదాలు సోయంబుగా వెలిచాయని ఇక్కడ ప్రజల నమ్మకం ప్రజల నమ్మకాని ఆకాంక్షను నెరవేర్చేందుకు పిండిప్రోలు గ్రామానికి చెందిన మడికంటి భూషయ్య...సుగుణమ్మ దంపతులు రాములవారి పాదాల వద్ద దేవాలయాన్ని నిర్మించాలని ఆకాంక్షతో కంకణ బద్ధులై దేవాలయం నిర్మాణాన్ని గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టారు. అనుకున్నదే తడవుగా సీతారాముల ఆంజనేయ స్వామి దీవెనతో రామాలయ నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరించారు. దీంతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకుని శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులతో వేదమంత్రాలు సాక్షిగా మంగళ వాయిద్యాలు మధ్య సీతారాముల కళ్యాణాన్ని జరిపించడానికి మడికంటి భూషయ్య సుగుణమ్మ దంపతులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున రాములవారి కల్యాణాని తిలకించి సీతారాముల ఆంజనేయ స్వామి కరుణకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన వారు మహందాపురం సర్పంచ్ బోడ మంజు, రవి దంపతులు పూజల సహదేవ యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు దొడ్డ గురవయ్య, బండి వీరయ్య, రామనబోయిన రవి, పిట్టల పాపారావు, దొండేటి నిర్మల్ రావు, మీగడ సురేష్ తదితరులు ఉన్నారు.